
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



# ఉమ్మడి ఖమ్మం జిల్లా

సోమవారం 21 సెప్టెంబర్ 2026 పేజీలు : 10

# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి



2 లో..

సత్తుపల్లి, సెప్టెంబర్ 20, (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తం హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గంగారంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

- అన్నదానం ఎంతో పవిత్రమైనది
- పాత పాల్వంచలో అన్నదానాల్లో కొత్వాలతో పాటు కార్పొరేటర్ విమలాదేవి



2 లో..

**పాల్వంచ ప్రతినిధి సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర) :** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైనది అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం పాల్వంచలోని పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో కొత్వాలపాల్గొన్నారు. లిపాతపాల్వంచలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాలతో పాటు ఆయన సతిమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని, కార్యక్రమాలను ప్రారంభించారు.

# సాగుకు నీరందేలా సీతారామ కాలువ నిర్మాణం చేయాలి

- సింగరేణికి నీరు ఇవ్వటానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం నేతలుబొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ



2 లో..

కారేపల్లి,సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలంలోని సాగు భూములకు నీళ్లు అందేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు రేలకాయలపల్లి రెవిన్యూ పరిధిలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం పనులను రైతు సంఘం పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఖమ్మం జిల్లాలోని కారేపల్లి,కామేపల్లి మండలాల్లో సాగు భూములకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాగునీటి సౌకర్యం కల్పించలేదని అన్నారు.కాకతీయుల కాలం లో నిర్మించిన చెరువులు, నైజాం కాలంలో నిర్మించిన కుంటల ఆధారం,వర్షా ఆధారంగా రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు.రైతులకు గోదావరి జలాలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని 2016 ఫిబ్రవరి

# మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య చర్ల పర్యటన

- రైతుల సమస్యలపై ఆరా, జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ



చర్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదివారం పర్యటించారు, ఈ పర్యటనలో భాగంగా ఆయన స్థానిక రైతుల సమస్యలు తెలుసుకోవడంతో పాటు, విషాదంలో ఉన్న జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించారు

**వ్యవసాయ మార్కెట్ సందర్శన - రైతుల సమస్యలపై ఆరా**

మండల కేంద్రంలోని చర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని శ్రీ పోదెం వీరయ్య సందర్శించారు ,ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఇర్పా శ్రీనివాసరావును కలిసి, మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు,అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ మెరుగైన సేవలు అందేలా చూడాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు మరియు పాలకవర్గం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు

**జర్నలిస్టు ఈనాడు గిరి కుటుంబానికి పరామర్శ**

చర్ల ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఈనాడు గిరి తల్లి ఇటీవల మరణించారు, ఆదివారం వారి ద్వాదశ / కార్యక్రమాలు జరుగుతుండటంతో, శ్రీ పోదెం వీరయ్య నేరుగా వారి నివాసానికి వెళ్లారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అలవాల బాలు, సేవాదళ్ అధ్యక్షుడు చల్లకోటు వాసుదేవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు ఆవులు విజయభాస్కర్ రెడ్డి,చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణ, కోసరాజు రాజా, ఆవుల శ్రీనివాసరావు, కోట రత్నాచి, గుడపాటి రామకృష్ణ, తోట మల్ల వరప్రసాద్, సుందర సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, సాదం శ్రీనివాసరావు, మునిగిల సాగర్, రమణయ్య, పవన్, పరిటాల సంతోష్, శ్యామల తరుణ్ శ్రీను, కల్లూరు నాగేష్, కురుసా నాగేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో చర్ల కవికి సముచిత గౌరవం

- 'అక్షర కిరీటి' బిరుదుతో అలంకరింపబడిన చర్లవాసి కొంగురు ప్రదీప్ కుమార్
- 'నా పల్లె కష్టాలు' కవితతో అదరగొట్టిన వైనం

చర్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): సాహితీ రంగంలో చర్ల మండలం మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది, ఎటపాకలోని పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన 176వ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనంలో చర్ల మండలానికి చెందిన యువ కవి కొంగురు ప్రదీప్ కుమార్ ప్రతిభ చాటుకుని 'అక్షర కిరీటి' బిరుదును కైవసం చేసుకున్నారు

**ఘనంగా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కవి సమ్మేళనం**

ఈ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) బి. రాహుల్ (ఐఏఎస్), శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి పార్థసారథి, కళావేదిక ప్రతినిధి జి. వరలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి సుమారు 200 మందికి పైగా కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ భావసహిత కవితా గానాలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు

**నా పల్లె కష్టాలు కవితతో విశేష స్పందన**



2 లో..

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

# జాతీయ స్థాయిలో చర్ల కవికి సముచిత గౌరవం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ వేదికపై చర్ల మండలానికి చెందిన కొంగురు ప్రదీప్ కుమార్ తాను స్వయంగా రచించిన 'నా పల్లె కష్టాలు' అనే భావగర్భిత కవితను సభాపూర్వకంగా వినిపించారు. పల్లె సీమల జీవన విధానం, రైతుల కష్టాలను అద్దం పట్టేలా ఆయన సాగించిన అద్భుతమైన కవితా గానం అక్కడి సాహితీ ప్రియుల ప్రశంసలను అందుకుంది

**అక్షర కిరీటి' బిరుదు ప్రదానం – అభినందనల వెల్లువ**

ప్రదీప్ కుమార్ సాహిత్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు, భక్త రామదాసు వంశీయులు ఆయనను సముచిత రీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా 'అక్షర కిరీటి' బిరుదును ప్రదానం చేయడంతో పాటు జ్ఞాపికను అందజేశారు,జాతీయ స్థాయిలో చర్ల మండలానికి చెందిన యువ కవికి ఈ పురస్కారం లభించడం పట్ల మండలంలోని కవులు, సాహిత్య ప్రియులు, శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల నాయకులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రదీప్ కుమార్‌కు సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్షంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ముగిసిన 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



కడ్తల్ సెప్టెంబర్ 20 ( విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల్లో భాగంగా కడ్తాల్‌లో నిర్వహించిన ఆరో వ మెగా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఆరు రోజుల పాటు నిర్వహించిన శిబిరానికి 5,500 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. 3,591 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 2,422 మందికి ఉచిత కంటి అద్దాలు అందించారు. కంటి శుక్లాలతో బాధపడుతున్న 154 మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా కంటి సమస్యలను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఉన్నాయని, అలాంటి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెల్దండలో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ఆమనగల్, కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి మీదుగా కడ్తాల్ వరకు ఆరు మండలాల్లో విస్తరించిందన్నారు. ఆరు శిబిరాల్లో ఇప్పటివరకు 19,791 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి, 15,497 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించామని, 876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్థిక స్థోమత వైద్యానికి అడ్డంకి కాకూడదని, పేదరికం కారణంగా ఎవరూ కంటి చూపును కోల్పోకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. కడ్తాల్ శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత ఆపరేషన్లు చేయించుకున్న పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో శిబిరం ద్వారా ఉచిత పరీక్షలు, ఆపరేషన్లు అందడంతో ఇప్పుడు స్పష్టంగా చూడగలుగుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు విష్ణు భరత్, సూపర్వైజర్ భానుప్రకాష్ రెడ్డి, సర్పంచ్ దాస్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, చంద్రశేఖర్, జగన్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లేష్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబం పేదోడికి చిన్న ఇల్లు కట్టివ్వలేదు

## -- కాని వారి ఎమ్మెల్యేలు ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు

## - తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర) కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు కల్వకుంట్ల కుటుంబం పాలన సాగిందని,అయితే ఆ పాలనలో నిరుపేదల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌లు, ప్రభుత్వ భూముల అక్రమణకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.."పేదోడికి కనీసం చిన్న ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదు.కానీ అధికారంలో ఉన్న సమయంలో కల్వకుంట్ల కుటుంబం, వారి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు.తెలంగాణ కోసం ప్రజలు చేసిన పోరాటం ఫలాలు సామాన్యులకు అందాల్సి ఉండగా,గత పదేళ్ల పాలనలో ఒకే ఒక్క కుటుంబానికే ప్రయోజనం చేకూరిందనే అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫాం హౌస్ భూమిలో నిర్మాణంకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు..అలాగే, ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్ పార్టీలు, ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వంటి వివాదాస్పద ఘటనలతో ఈ ఫాం హౌస్ లోనే జరిగాయని అన్నారు..యువతకు గత బీఆర్ఎస్ నాయకులు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.ఈ పర్యటనలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,బల్మూర్ వెంకట్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, నవీన్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# సాగుకు నీరందేలా సీతారామ కాలువ నిర్మాణం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పథకం కోసం ప్రతి ఏటా బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయిస్తామని తెలిపినప్పటికీ, ఇప్పటివరకు అమలుపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. నేటికీ అనేక ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు భూమి, ఇల్లు, ఉపాధి, విద్య కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా, ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని కోరారు. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించేందుకు ఈ పథకాన్ని విధానపరంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆ సంఘ మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణరావు, కావూరి వెంకటేశ్వరరావు, మోదుగు వెంకటేశ్వరరావు, పులిజాల సురేందర్, రాంబాబు, శ్రీకాంత్, రాము పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

(మొదటి పేజీ తరువాయి..)

పాతపాల్వంచ గడియ కట్ట వద్ద జి.డి.కి టీమ్ ఆధ్వర్యంలో, మంగబావి వీధి యూత్ శక్తీయూత్, గౌడ్స్ బజార్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో, పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెం, బొల్లోరిగూడెం, హైస్కూల్ రోడ్ లో ఏకదంతయూత్, రాంనగర్ కాంట్రాక్టర్స్ కాలనీలో పలు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గణేషుని అన్ని విఘ్నాలు తొలగించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో లికార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, బానోత్ బాలునాయక్, పైడిపల్లి జయలక్ష్మి,నూకల సరిత, సీరపు సుగుణ, చెరుకు భాగ్యలక్ష్మి, నామా కీర్తి,నాయకులు ఎస్.ఎ జలీల్, యర్రంశెట్టి ముత్తయ్య, కొత్వాల సత్యనారాయణ, సాదం రామకృష్ణారావు, పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, కేషులాల్ నాయక్, పెండ్యాల శ్రీనివాసరావు, వజ్జల రాము, ఆటో దస్తగిరి, చిన్న పండు, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, పెండ్యాల రోజాలక్ష్మి, కొప్పరపు మధు, వీరకుమార్, గుర్రం వెంకటరత్నం, బొందిల బాలు, సతీష్, బండారు తేజ, బర్ల అన్వేష్, బట్టా సాగర్, బండ్ల ప్రశాంత్, కొండపల్లి నాగరాజు, రెడ్డిమల్ల మణికంఠ, ఎనుగుల శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# సాగుకు నీరందేలా సీతారామ కాలువ నిర్మాణం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



నెలలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి టేకులపల్లి మండలం రోల్లపాడు నుంచి కారేపల్లి, కామేపల్లి మండలాలకు సాగునీరు ఇచ్చే డిజైన్ చేశారన్నారు.తర్వాత కాలంలో ఆ డిజైన్ మార్చేసి రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో అండర్ టెనెల్ నిర్మాణం చేసి క్రింది భాగానికి నీరు తరలించి కామేపల్లి, గార్ల,డోర్నకల్ మీద గా పాలేరు రిజర్వాయర్ కు తరలిస్తున్నారన్నారు.దీనివల్ల కాలువలు నిర్మాణం సింగరేణి మండలంలో రేలకాయలపల్లి,చీమలపాడు బాజుమల్లాయిగూడెం పాటిమీదగంపు నుంచి వెళ్లిన సాగునీరు మాత్రం సింగరేణి మండలానికి అంది అవకాశం లేదనన్నారు.సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ లో కారేపల్లి మండలం సాగు భూములకు సాగునీరు అందించేందుకు కాలువల నిర్మాణం కోసం డిజైన్ చేయాలని డిమాండ్ చేశారు.సాగునీటి విషయంలో శతాబ్ద కాలంగా నష్టపోయిన రైతులకు మరోసారి మొండి చేయి చూపించటం సరికాదన్నారు.కారేపల్లి మండలానికి సాగునీరు అందించకుండా అన్యాయం చేస్తే రైతుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కారేపల్లి మండలంలో సాగు భూములకు గోదావరి జలాలు అందించాల్సిన బాధ్యత జిల్లా మంత్రులు ముగ్గురు పైన ఉందని ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకొని సింగరేణికి నీరు అందించాలని కోరారు. సాగునీటి కోసం రైతులను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, మాజీ సర్పంచ్లు భూక్యా రమణ,బానోతు సక్రామ్, రైతులు,రైతు నాయకులు పిప్పల కృష్ణ,తార చాంద్, అజ్మీర శోభన్,బుడిగె వెంకటేశ్వర్లు,నరసింహారావు, రాజయ్య,ఎర్రిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఆంధ్ర కథనాలకు స్పందన

- రోడ్లపై ఆవుల సమస్యకు పరిష్కారం!
- రామవరం రహదారులపై సంచరిస్తున్న ఆవులను ఖాళీ ప్రదేశానికి తరలించిన అధికారులు.
- ప్రమాదాలకు అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు
- అధికారులకు ప్రజల కృతజ్ఞతలు


విజన్ ఆంధ్ర

ప్రకటనలకే పరిమితమా.. ఆచరణ ఎక్కడ?

- నేషనల్ హైవేపై విచ్చలవిడిగా పశువుల సంచారం
- నోటీసులు, హెచ్చరికలు ఎన్నో.. అయినా మారని పరిస్థితి
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?
- పశువుల యజమానులపై చర్యలు ఎప్పుడు?

మూగజీవు...

- కోతులు, కుక్కలు, ఆవులతో హడలిపోతున్న ప్ర...
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికార...
- ఇప్పటికైనా స్పందించాలని స్థానికుల డిమాండ్

మూగజీవుల బెడద.. ప్రజలకు ప్రాణసంకటం!

విజన్ ఆంధ్ర 20 Aug 2026 - Page 1

రామవరంలో గోశాలే శాశ్వత పరిష్కారం..!

- రోడ్లపై విచ్చలవిడిగా పశువుల సంచారం
- ప్రమాదాల బారిన ప్రజలు,
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 04(విజన్ ఆంధ్ర) : రామవరం ప్రాంతంలో రహదారులపై ఆవులు, ఇతర పశువులు విచ్చలవిడిగా సంచరిస్తుండటం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, కాలనీలు, రద్దీ వీధుల్లో పశువులు గుంపులుగా నిలబడటం, రహదారుల మధ్యలో పడుకోవడం, అకస్మాత్తుగా వాహనాల ముందు రావడం వల్ల నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారి వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సమస్యపై పోలీసులు ఇప్పటికే రాత్రి వేళల్లో పశువులను గుర్తించేందుకు వాటి కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అమర్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. అయినప్పటికీ కొందరు యజమానులు తమ పశువులను యథేచ్ఛగా రోడ్లపై

విజన్ ఆంధ్ర 05 Aug 2026 - Page 12

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!

- కొత్తగూడెం, రామవరంలో రహదారులపై యథేచ్ఛగా పశువుల సంచారం
- ప్రమాదాల భయంతో వాహనదారులు..
- అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రజలు

మిగతా 2 లో..

కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 02(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ రహదారులపై సంచరిస్తున్న పశువులను వెంటనే తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే పశువుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించడం లేదు. పట్టణంలోని



**కొత్తగూడెం,సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర):** కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతంలో రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న ఆవుల సమస్యపై విజన్ ఆంధ్ర దినపత్రికలో గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.రహదారులపై గుంపులుగా ఆవులు సంచరించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలు కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.రోడ్లపై ఆవుల కారణంగా వాహనదారులు ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి రావడం,ఆవులను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకోవడం వంటి సమస్యలను కథనాల్లో ప్రస్తావిస్తూ,రామవరం ప్రాంతంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలుమార్లు విజన్ ఆంధ్ర పత్రిక ప్రజల తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.ఈ సమస్యను మేయర్ దృష్టికి కూడా తీసుకెళ్లగా,సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.హామీ ఇచ్చిన సమయంలోనే అధికారులు స్పందించి తగిన చర్యలకు శ్రీకారం చుట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఆవులను ఖాళీ ప్రదేశానికి తరలింపు**

తాజాగా అధికారులు రోడ్లపై సంచరిస్తున్న ఆవులను గుర్తించి రామవరం ప్రాంతంలోని ఒక ఖాళీ ప్రదేశానికి తరలించి,అక్కడ భద్రతా చర్యలు చేపట్టారు.దీంతో రహదారులపై ఆవుల సంచారం తగ్గి వాహనదారులకు కొంత ఊరట కలిగిందని స్థానికులు చెబుతున్నారు.గత కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానిక ప్రజలు అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సమస్యను కేవలం వార్తగా కాకుండా ప్రజా సమస్యగా గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విజన్ ఆంధ్ర ముందుంటుందని వారు పేర్కొన్నారు.

**ఆవులను తీసుకెళ్లే యాజమానుల నుంచి హామీ పత్రాలు తీసుకోవాలి**

అయితే రోడ్లపై తిరుగుతున్న ఆవులను అధికారులు ఖాళీ ప్రదేశానికి తరలించిన అనంతరం, వాటి యాజమానులు వచ్చి తీసుకెళ్లే సందర్భంలో తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఆవులను తీసుకెళ్లే యాజమానుల నుంచి హామీ పత్రం తీసుకుని, ఇకపై రోడ్లపై వదిలిపెట్టబోమని స్పష్టమైన బాధ్యతను అప్పగించిన తర్వాతే ఆవులను అప్పగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో రోడ్లపై ఆవుల సంచారం కారణంగా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, మళ్లీ అదే పరిస్థితి తలెత్తకుండా అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. ఆవులను తీసుకెళ్లిన యాజమానులు వాటిని తిరిగి రోడ్లపై వదిలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా ముందస్తుగా స్పష్టత ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం అధికారులు స్పందించి ఆవులను రహదారుల నుంచి తరలించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూనే, సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే యాజమానుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు.

**ప్రజా సమస్యలపై నిరంతరం విజన్ ఆంధ్ర పోరాటం**

ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడం,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి మార్గం చూపించడమే లక్ష్యంగా విజన్ ఆంధ్ర పనిచేస్తోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.రోడ్లపై ఆవుల సమస్యపై వరుస కథనాలు ప్రచురించిన అనంతరం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

# వెంకటసాయినగర్ గణేష్ లడ్డు రూ.12వేలు

కారేపల్లి,సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర) కారేపల్లి వెంకటసాయినగర్ లో ఆదివారం గణేష్ లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బానోత్ లక్ష్మన్ రూ.12116 లడ్డూను దక్కించుకున్నారు. కలషం పట్టువస్త్రాలు బానోత్ సక్రాం రూ. 2600 దక్కించుకున్నారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా కాలనీలో ఉదయం నుండి సందడి నెలకొంది.కాలనీ మహిళలకు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.గణేష్ మండపం వద్ద దాత చందావత్ నాగేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు.నిమజ్జనం సందర్భంగా జరిపిన ఊరేగింపు లో కాలనీ యువతి యువకులు, మహిళలు ఆటపాటలతో సందడి చేశారు.

**పాత శివాలయం వద్ద అన్నదానం**

కారేపల్లి పాత శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపము వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానాన్ని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ) ప్రారంభించారు.



## డాక్టర్ జగదీష్ మృతికి టిడబ్ల్యుజేఎఫ్ అశ్రు నివాళి



ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర) సూర్యాపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కాసకుర్తి జగదీష్ సజీవ దహనమయ్యారన్న విషాద వార్తపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. డాక్టర్ జగదీష్ మృతికి అశ్రు నివాళులు అర్పిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ జగదీష్ మృతి వైద్య రంగానికి ఖమ్మం ప్రజలకు తీరని లోటని సయ్యద్ ఖదీర్ పేర్కొన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సంతాప కార్యక్రమంలో టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు టి ఎస్ చక్రవర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు మారెం నాగేందర్ రెడ్డి, అక్రెడిటేషన్ కమిటీ సభ్యురాలు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మధుశ్రీ తదితరులు పాల్గొని డాక్టర్ జగదీష్ మృతికి పట్ల సంతాపం ప్రకటించారు

## జైశ్రీరామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నదానాన్ని ప్రారంభించిన సర్పంచ్ ప్రతాప్,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు



కారేపల్లి,సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర)గణేష్ ఉత్సవాల్లో భాగంగా కారేపల్లి బీసీ కాలనీలోని గణేష్ మండపం వద్ద జైశ్రీరామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అన్నదాన కార్యక్రమాన్ని కారేపల్లి సర్పంచ్ ప్రతాప్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు,యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి, సెప్టెంబర్ 20, (విజన్ ఆంధ్ర) వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే సత్తుపల్లి పట్టణంలోని వరసిద్ధి అపార్ట్మెంట్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస థియేటర్ రోడ్డులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో అలాగే పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రిహానా కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కొలువు పోయింది కన్నీళ్లే మిగిలాయి..

- కుటుంబానికి ఆధారమైన కొలువు దూరమై..
- పరీక్షించి ఎంపిక చేశారు నియమించారు విధులు చేయించారు
- తీరా ఇప్పుడు అర్హతపై వేటు అసలు తప్పిదం ఎక్కడ జరిగిందో తేల్చాలి?
- చిన్నారులకు బోధించాలని ఆశ
- తన కుటుంబాన్ని పోషించలేని దుస్థితి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వ్యవహారంపై కలెక్టర్ న్యాయం చేయాలి?
- అర్హత ఉందని నియమించారు ఇప్పుడు తొలగించారు 40 రోజులపాటు వెట్టి చేయించారు
- న్యాయం కోసం బాధితురాలి ఆవేదన







**బోనకల్ సెప్టెంబర్ 20 విజన్ ఆంధ్ర (ఖమ్మం ఇంచార్జ్)** ఉద్యోగం వస్తే కుటుంబానికి అండగా ఉంటుందన్న ఆశతో ముందుకు సాగిన ఓ మహిళా అభ్యర్థినికి చివరకు ఆ ఉద్యోగమే దూరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సమగ్ర శిక్ష పరిధిలో ప్రీ ప్రైమరీ బోధకుల నియామకానికి నోటిఫికేషన్ వెలువడిన అనంతరం దరఖాస్తుల పరిశీలన నిర్వహించి త్రిసభ్య కమిటీ ద్వారా ధ్రువపత్రాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు బాధితురాలు చెబుతున్నారు. అనంతరం ఖమ్మం ఆర్డీవో కార్యాలయ స్థాయిలో కూడా వివరాలను పరిశీలించి జిల్లా విద్యాశాఖకు నివేదిక పంపిన తరువాత కలెక్టర్ ఆదేశాల మేరకు జూలై 10న నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆమె పేర్కొన్నారు జూలై 13న బోనకల్ ఎంపీపీఎస్‌లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ విధుల్లో చేరిన ఆమె సుమారు 40 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. ఇంటింటి సర్వే నిర్వహించి 16 మంది చిన్నారులను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేశానని తెలిపారు. ఉద్యోగమే తమ కుటుంబానికి కొంతైనా ఆధారంగా నిలుస్తుందన్న నమ్మకంతో విధుల్లో చేరిన తనకు విధులు నిర్వహిస్తున్న సమయంలో విద్యార్హత ధ్రువపత్రంపై అభ్యంతరం వ్యక్తం కావడంతో ఒక్కసారిగా పరిస్థితి తారుమారైందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్‌కు సమానమైన అర్హత లేదన్న అభ్యంతరంతో తనను విధుల నుంచి తొలగించారని బాధితురాలు పేర్కొంటున్నారు. అయితే నియామకానికి ముందు ధ్రువపత్రాల పరిశీలనతో పాటు ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తయి నియామక ఉత్తర్వులు జారీ చేసిన తరువాత అదే ధ్రువపత్రంపై అభ్యంతరం ఎలా తలెత్తిందన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. అర్హతను ముందుగానే నిర్ధారించాల్సిన ప్రక్రియలో లోపం ఎక్కడ జరిగింది అభ్యర్థిని ఎంపిక చేసి నియమించే వరకు జరిగిన పరిశీలనలో ఏ అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు విధుల్లోకి తీసుకున్న తరువాతే అభ్యంతరం తెరపైకి రావడానికి కారణమేంటి అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది దరఖాస్తు పరిశీలన సమయంలో అర్హతను ఏ విధంగా నిర్ధారించారు. ఇంటర్వ్యూకు అనుమతించే సమయంలో ఏ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకున్నారు. జిల్లా స్థాయిలో నియామక ఉత్తర్వులు జారీ చేసే సమయంలో ఏ ఆధారాలను పరిశీలించారు అన్నది అధికారిక రికార్డులతో స్పష్టమవ్వాల్సి ఉంది ఆగస్టు 25న తనను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని బాధితురాలు చెబుతున్నారు అనంతరం అదే పోస్టుకు మరో అభ్యర్థిని నియమించినట్లు ఆమె పేర్కొంటున్నారు దీంతో మొదటి దశ పరిశీలన నుంచి నియామకం విధుల నిర్వహణ అనంతరం వచ్చిన అభ్యంతరం తొలగింపు వరకు జరిగిన మొత్తం ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్ బలపడుతోంది ఒక మహిళ అభ్యర్థినికి ఉద్యోగం ఇచ్చి కొంతకాలం విధులు చేయించిన తరువాత అర్హత అంశాన్ని తెరపైకి తీసుకురావడం వల్ల ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో గతంలో చేసుకున్న జీవనోపాధిని వదిలి ఈ ఉద్యోగంపైనే ఆధారపడ్డానని ఇప్పుడు కొలువు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని కన్నీటిపర్యంతమవుతుంది. పిల్లల కోసం ఇంటింటికీ తిరిగి సర్వే చేసి వారిని పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేసిన తన సేవలకు చివరకు ఇదే ఫలితమా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు విధుల్లో చేరిన రోజున ఉన్న ఆశ ఇప్పుడు ఆవేదనగా మారిందని న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం జరిగిన విషయాన్ని రికార్డుల ఆధారంగా తేల్చి న్యాయం చేయాలని కోరుతున్నారు. తన ధ్రువపత్రం చెల్లుబాటు కాదని తేలితే అందుకు ఆధారమైన అధికారిక నిర్ధారణ ఏమిటో వెల్లడించాలని నియామక సమయంలో అర్హత ఉన్నట్లు పరిగణించినట్లయితే తరువాత తీసుకున్న చర్యకు కారణమేంటో స్పష్టం చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. నియామక ప్రక్రియలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరిగిన పరిశీలనకు సంబంధించిన నివేదికలు ధ్రువపత్రాల నిర్ధారణ వివరాలు ఇంటర్వ్యూ రికార్డులు తొలగింపు ఉత్తర్వులకు ఆధారాలు అనంతరం జరిగిన నియామకానికి సంబంధించిన పత్రాలను సమగ్రంగా పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది పేద మహిళ జీవనోపాధిని ప్రభావితం చేసిన ఈ వ్యవహారంలో బాధ్యత ఎవరిదన్నది రికార్డుల ఆధారంగా తేలాల్సి ఉందని ఆమె కోరుతున్నారు ముందస్తు పరిశీలనలో అర్హత నిర్ధారణ జరిగిందా లేదా తరువాత దశలోనే అభ్యంతరం ఎందుకు వచ్చిందా అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని బాధితురాలు పేర్కొంటున్నారు. ఇకనైనా ఈ వ్యవహారాన్ని పక్కన పెట్టకుండా పూర్తిస్థాయి ఫైళ్లను పరిశీలించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. తన కుటుంబ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయి రికార్డులతో స్పష్టత ఇవ్వడంతో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించి వాస్తవాలను తేల్చి బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతున్నారు....

# భక్తులకు ఆత్మీయ విందు..

- పందిళ్ళపల్లిలో మహా అన్నదాన కార్యక్రమం..!
- మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ల నాగసూరారెడ్డి



చింతకాని సెప్టెంబర్ 20 విజన్ ఆంధ్ర : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పందిళ్ళపల్లి పాత బొడ్రాయి సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అలవాల కొండయ్య పుష్ప దంపతుల కుమారుడు అలవాల గోపీనాథ్ రూ. 1.60 లక్షల సొంత నిధులతో అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ల నాగసూరారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదానం ద్వారా భక్తులకు ఆహారం అందిస్తూ ఉత్సవాల్లో సేవాభావాన్ని చాటుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలవాల జనార్ధన్‌రావు చల్లా బద్రారెడ్డి మధిర శ్రీనివాస్‌రెడ్డి మందటి నరేష్ కొండపరెడ్డి రవీందర్‌రెడ్డి మండే శ్రీనివాసరావు కొమ్మినేని నాగేశ్వరరావు దారగాని రామారావు అలవాల వెంకట నరసయ్య లింగం రంగారావు లింగం రాంబాబు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరీదు వంశీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నరహరిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన ఆమనగల్లు పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్, పడకల్ మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరిరెడ్డి వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నరహరిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నరహరిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఆమనగల్లు పూర్వపు పంచాయతీ సమితి ప్రాంతానికి అందించిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం నరహరిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి మాజీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, పడకల్ సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్‌రెడ్డి, తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు జయపాల్‌రెడ్డి, కసిరెడ్డి రామిరెడ్డి, జూలూరు రమేష్, సురేందర్‌రెడ్డి, ఓంకారం, గూడూరు గోపాల్‌రెడ్డి, ఇంద్రకంటి రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి

**- అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్**

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రణీత్ యాదవ్**



రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరచడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో చిన్న రావిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు, యువజన కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అబ్దుల్లాపూర్‌మెట్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రణీత్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రజా ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు అందే విధంగా నూతన గ్రామ కమిటీలు నిరంతరం కృషి చేస్తాయని వారు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మరింత అనుసంధానం చేయాల్సిన తరుణంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు, కులమతాలకు అతీతంగా నూతన కమిటీలో అన్ని వర్గాలకు చోటు కల్పిస్తున్నామన్నారు. కమిటీలు ఏర్పాటు ప్రక్రియను అబ్దుల్లాపూర్‌మెట్ బి బ్లాక్ అధ్యక్షులు భాస్కర్ చారి, కావడిపల్లి గ్రామ సీనియర్ నాయకులు కోలన్ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, ధర్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టయ్య, వెంకటేష్, కమలమ్మ, సీనియర్ నాయకుల పర్యవేక్షణలో గ్రామ కాంగ్రెస్ కమిటీ, యువజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారన్నారు.

**చిన్న రావిరాలలో..**

చిన్న రావిరాల గ్రామశాఖ అధ్యక్షులుగా చింతల మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బంగారి సత్యనారాయణ, సధిపల్లి శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కండికోట శివశంకర్ రెడ్డి, నాగిరెడ్డి శివరెడ్డి, కోశాధికారి శేఖర్ రెడ్డి, గుర్రం సురేందర్ నేత, ఒంటేదు అశోక్, యువజన కాంగ్రెస్ విభాగంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా కారెడ్డి అమూల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బండారి శివ, ప్రధాన కార్యదర్శిగా ఒంటేదు శ్రీనివాస్, కోశాధికారిగా ఇంకా శివ, కార్యదర్శిగా సంపంగి అనిల్ నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రావిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్రకులాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలి

**- బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి - బీసీలకే అన్యాయం చేస్తారా?**

**- రెడ్లు,వెలమలకు మా ఓట్లు అవసరం లేకపోతే - బీసీల ఓట్లు లేకుండా చట్టసభల్లోకి ఎలా వస్తారు?**

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**- నందిగామలో తీన్మార్ మల్లన్న పాదయాత్ర రోడ్డు షో ప్రసంగం**



నందిగామ:సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ అధికారం కొద్దిమంది ఆధిపత్య వర్గాల చేతుల్లోనే కొలువై ఉందని,ఇక అగ్రకులాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలని,ఇకపై బీసీలు తమ జనాభా ప్రాతిపదికన రాజకీయ వాటా కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా గోల్కొండ కోట నుంచి ప్రారంభించిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర ఆదివారం ఉదయం నందిగామ మండల కేంద్రంకు చేరుకుంది.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రం రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ అగ్రకులాలకు చెందిన కొంత మంది రాజకీయ కుటుంబాల చుట్టూ అధికారం కేంద్రీకృతమై ఉందని,ఈ స్వార్థ రాజకీయ కుట్రను,తెలంగాణ బీసీ రాజ్యాధికార పార్టీ ప్రజల ముందుకు తీసుకొస్తుందని తెలిపారు.రాష్ట్ర జనాభాలో బీసీల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం,రాజకీయ నిర్ణయాధికారం అందుకు అనుగుణంగా లేదని మల్లన్న విమర్శించారు. ఒకవైపు పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలు,మరోవైపు తక్కువ సంఖ్యలో ఉన్న అగ్రవర్ణ వర్గాల మధ్య రాజకీయ అధికార పంపిణీలో తీవ్ర అసమానత ఉందని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో రెడ్లు,వెలమల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలికి బీసీలకు రాజ్యాధికారం సాధించడమే తమ లక్ష్యమని మల్లన్న స్పష్టం చేశారు.అగ్రకులాల ఆధిపత్యం,ప్రతి రంగంలోనూ ఒకే వర్గం అత్యున్నత స్థాయిలో ఉండగా,అత్యధిక జనాభా కలిగిన బీసీలు మాత్రం అట్టడుగున ఉండిపోయారని,బీసీలకు జరుగుతున్న అన్యాయంపై,తన పాదయాత్ర ద్వారా నేరుగా ప్రజల ముందు తీసుకెళ్తున్నానని తీన్మార్ మల్లన్న తెలిపారు.బీసీల ఓట్లతో అధికారాన్ని సాధించి,తిరిగి అదే బీసీలకు రాజకీయ అవకాశాలు దక్కకుండా చేసే పరిస్థితులను ఇక సహించబోమని అన్నారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ వంటి ప్రధాన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా బీసీల రాజకీయ శక్తిని సమీకరించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతుందని మల్లన్న తెలిపారు.బీసీలకు రాజకీయంగా మాత్రమే కాకుండా విద్య,ఉపాధి, ఆర్థిక రంగాల్లోనూ సముచిత వాటా దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నేతలు, యువజన సంఘులు తదితరులు పాల్గొన్నారు..



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**- బి వి జి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ సంపత్ కుమార్**



తాండూరు సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర) మృతురాలి కుటుంబానికి బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. 33 వార్డు హేరూర్ గల్లి ప్రాంతానికి చెందిన వంటల దానమ్మ తల్లి గారైన మల్లమ్మ మృతి చెందిన విషయాన్ని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగదల్లి రవికుమార్ ద్వారా తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసి మల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రోహిత్ రెడ్డి ఆస్తులపై విచారణ అనడం హాస్యాస్పదం

**-ఎమ్మెల్యే బియంఆర్ ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకుడు రుద్ర పాటిల్ కౌంటర్**

**-ముందుగా తాండూరు భూకబ్జాలపై విచారణ జరిపించాలని డిమాండ్**

**-తాండూరు నిధులను కొడంగల్‌కు తరలిస్తున్న ఎమ్మెల్యే రాజీనామా చేయాలి**



తాండూరు సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర) ఎకరాలు కోట్లు బకరాలకు అమ్మే మీకు... మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆస్తులపై విచారణ జరపాలని మాట్లాడటం అత్యంత హాస్యాస్పదంగా ఉందని తాండూరు బీఆర్ఎస్ నాయకుడు రుద్ర పాటిల్, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపై ఆరోపణలు చేశారు.ఈ విషయాలను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటినుండే ప్రజలందరూ విన్నారని గుర్తుచేశారు.ఆదివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను రుద్ర పాటిల్ ఖండించారు. ఈ సందర్భంగా .... రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై విచారణ జరపాలని డిమాండ్ చేసే ముందు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరులో దోచుకున్న ఆస్తులపై విచారణ జరిపించాలని రుద్ర పాటిల్ డిమాండ్ చేశారు.తాండూరు పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 111, 135, 130 లో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కబ్జేదార్లకు తాము ప్రతిపక్ష సమాధానం చెప్పుకోలేని స్థితిలో మనోహర్ రెడ్డి ఉన్నారన్నారు. అలాంటి వ్యక్తి రోహిత్ రెడ్డి పై, ఆయన ఫామ్‌హౌస్‌పై అనవసర విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు.తాండూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, పొరుగున ఉన్న కొడంగల్‌కు సేవలు చేయడం సిగ్గుచేటని రుద్ర పాటిల్ విమర్శించారు. తాండూరుకు రావాల్సిన నిధులు, ప్రభుత్వ కాంట్రాక్టులు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, తాగు/సాగు నీటి కేటాయింపులు తదితర వాటన్నింటినీ కొడంగల్‌కు తరలిస్తూ తాండూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఇతర ప్రాంతాలకు నిధులు తరలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పద్యతోరణోత్సవంలో ప్రతిభ చాటిన చన్వెల్లి విద్యార్థులు



చేవెళ్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): పద్యపఠన పోటీల్లో చన్వెల్లి విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన పద్యతోరణోత్సవంలో చేవెళ్ల మండలం చన్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. 7, 9, 10వ తరగతుల పోటీల్లో విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించారు. 10వ తరగతి విద్యార్థిని కె. మధుప్రియ 108 పద్యాలు కంఠస్థం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పద్యపఠన పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చిన్న వయసులోనే పద్యాలను కంఠస్థం చేసి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం చన్వెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మణ శాస్త్రి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మనీషా అనంతరెడ్డి, చేవెళ్ల ఎంఈఓ పురందాస్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

## పీరంపల్లిలో నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- పీరంపల్లిలో విఘ్నేశ్వరునికి పూజలు జరిపించిన సర్పంచి**



కుల్కచర్ల, సెప్టెంబర్ 20(విజన్ ఆంధ్ర): కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. నవరాత్రుల సందర్భంగా నిత్య పూజలు అందుకున్న లంబోధరుడికి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఐక్యమత్యంతో వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తుల జై గణేష్ స్మరణలు, డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాల నడుమ శోభాయాత్ర కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొగులయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లో వినాయక చవితి నవరాత్రి వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం ఉమ్మడి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, జక్కిడి రామిరెడ్డి కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, భవాని ఎంక్లేవ్, శ్రీ పాపి రెడ్డి కాలనీ, మైత్రి మెడోస్ తదితర కాలనీలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నా నిర్వాహకులు ఆహ్వానం మేరకు శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజరదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాతులోతు రామకోటి నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, ట్రెజరీ భూక్యా రామ నాయక్, కమిటీ సభ్యులు జైపాల్ నాయక్, పాల్గొని ని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్తరంజన్, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ తేజావత్ చరణ్ సింగ్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు పుల్లయ్యా, విజయ్ కుమార్ నాయక్, పలు కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ గండేటి రాజేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



శంకర్‌పల్లి: సెప్టెంబర్ 20: (విజన్ ఆంధ్ర): విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక సీనియర్ పాత్రికేయులు, శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసిన గండేటి రాజేష్ గౌడ్ కు మండల పత్రిక పాత్రికేయులు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో ఆయన నివాసంలో స్థానిక వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు కలిసి రాజేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి కేక్ కట్ చేయించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ గండేటి రాజేష్ గౌడ్ పాత్రికేయ రంగంలో నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరు. విజన్ ఆంధ్ర దినపత్రిక ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, బాధితుల పక్షాన నిలబడడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. సీనియర్ గా మా అందరికీ మార్గదర్శకుడిగా ఉంటూ, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తి" అని కొనియాడారు. పాత్రికేయ వృత్తిలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుంటారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు, ప్రభ, స్వచ్ఛ తెలంగాణ, జ్యోతి, ప్రజా గొంతుక, తెలంగాణ గళం, ఆదాబ్ హైదరాబాద్, నేటి సాక్షి, క్రైమ్ మిర్రర్, జ్ఞాన తెలంగాణ, అక్షరశకం, స్వచ్ఛ తెలంగాణ, ప్రజా క్షేత్రం, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ టైమ్స్, ప్రజాపాలన, వాస్తవ తెలంగాణ, రాజముద్ర, విజయ కెరటం, ప్రగతి ఎక్స్ ప్రెస్ తదితర పత్రికల విలేఖరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శనం చేసుకున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి



చేవెళ్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి ఆకాంక్షించారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆదివారం ఆయన సతీమణి వ్యూహాతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అత్తెల్లి మనీషాఅనంత్ రెడ్డి, నాయకులు పురుషోత్తం రెడ్డి, అగ్రపల్లి అశోక్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆరోపణలు చేస్తే ఆధారాలతో నిరూపించాలి

**-13వ వార్డ్ కౌన్సిలర్ సురేష్ నాయక్**

**- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆరోపణలు ఖండించిన సురేశ్ నాయక్**



తాండూరు సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర) తాండూరు నియోజకవర్గంలో రాజకీయ పరిణామాల పై 13వ వార్డు కౌన్సిలర్ సురేశ్ నాయక్ స్పందించారు. అబద్ధపు ఆరోపణలు, బురదజల్లే మాటలు, అధికారం చేతిలో ఉందనే అహంకారంతో కేసులు పెట్టడం రాజకీయానికి సమాధానం కాదని అన్నారు. ఆరోపణలు చేస్తే వాటిని ఆధారాలతో నిరూపించాలన్నారు. పైలట్ రోహిత్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం, కేసుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తాండూరులోని రాజకీయ పరిణామాలను ప్రజలు బాగా గమనిస్తున్నారని, ఎవరెన్ని ఒత్తిడులు వచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా తాండూరు ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకుంటారని సురేశ్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పై పోరాడడమే తమ లక్ష్యమని, ప్రజల తరపున నిరంతరం కృషి చేస్తూ ఉంటామని ఆయన తెలిపారు. పోరాటం మాకు కొత్త కాదని, తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటం మాకు కొత్త కాదని, అవసరమైతే ప్రజల హక్కుల కోసం మళ్లీ పోరాడతామని స్పష్టం చేశారు. తాండూరు ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై మరింత బలంగా నిలబడి పోరాడతారని ఆయన అన్నారు. తాండూరు ప్రజలు రాజకీయ పరిణామాలను శ్రద్ధగా గమనిస్తున్నారని, నిజం ఎప్పటికీ గెలుస్తుందని, అభివృద్ధి, ప్రజాస్వామ్యం కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని సురేశ్ నాయక్ చెప్పారు.

## సిపిఐ కాలనీలో అన్నప్రసాద వితరణ



చేవెళ్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): గణనాథుడి ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ భక్తి, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ సిపిఐ కాలనీలో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ కాలనీలో ఆదివారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వినాయక నవరాత్రుల్లో భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, కౌన్సిలర్లు ముడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, సుశాంత్, మధుసూదన్ గుప్తా, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో గణపయ్య లడ్డూలకు భారీగా పలికిన వేలం



చేవెళ్ల, సెప్టెంబర్ 20 (విజన్ ఆంధ్ర): గణేష్ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు కురుమ సంఘం నాయకులు తెలిపారు. గుండాల మల్లికార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో ఆదివారం లడ్డూ ప్రసాదం వేలం పాట చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో పెద్ద లడ్డూను సంగి నర్సింలు రూ.2 లక్షలకు దక్కించుకున్నారు. రెండో లడ్డూను కాట్న జంగయ్య రూ.1.60 లక్షలకు సొంతం చేసుకున్నారు. లడ్డూ ప్రసాదం వేలం పాటకు భక్తులు, సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని సంఘం కార్యక్రమాల నిర్వహణకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.